క్లుప్తంగా

అన్నసమారాధన



బిక్కవోలులో సీతారాములను దర్శించుకుంటున్న ఏఎంసీ మాజీ చైర్మన్ వీరవెంకట సుబ్బారెడ్డి

బిక్కవోలు: స్థానిక శెట్టిబలిజపేట సంఘం ఆధ్వర్యంలో శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవంలో భాగంగా ఆలయం వద్ద అన్నసమారాధన నిర్వహించారు. దీనిని ఏఎంసీ మాజీ చైర్మన్ జంగా వీరవెంకట సుబ్బారెడ్డి ప్రారంభించారు. తొలుత స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీలక్ష్మీ గణపతి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తమ్మినేని నాగశ్రీనివాస్ రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల యువజన అధ్యక్షుడు గువ్వల సత్తిరెడ్డి, వైస్ ఎంపీపీ బుద్దాల కన్నారావు పాల్గొన్నారు.

ఘనంగా తీర్థం



బిక్కవోలులో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి

బిక్కవోలు: ఆరికరేవుల గ్రామంలోని గొల్లలమ్మ, గోగులమ్మ అమ్మవార్ల తీర్థం మంగళవారం ఘనంగా జరిగింది. గ్రామంలో వెలసిన అమ్మవార్లకు సోమవారం రాత్రి అంగరంగా వైభవంగా జాతర నిర్వహించారు. అనేక మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని విశేష పూజలు చేశారు.

• బిక్కవోలులో కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు. చైత్రశుద్ధ షష్టిని పురస్కరించుకుని 258 అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అన్నసమారాధన చేశారు. ఆలయ ఈఓ రామలింగ భాస్కర్ పాల్గొన్నారు.

162 మందికి వైద్య సేవలు



ముగ్గళ్ల అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారిని పరీక్షిస్తున్న డాక్టర్ మేఘన

సీతానగరం: మండలంలోని ముగ్గళ్లలో మంగళవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 162 మందికి బొబ్బిల్లంక పీహెచ్‌సీ డాక్టర్ మేఘన వైద్యసేవలందించారు. మంచంపై ఉన్న రోగుల ఇళ్లకు వెళ్లి పరీక్షించారు. అంగన్‌వాడీ సెంటర్, స్కూల్‌ను సందర్శించారు. 104 వాహనం ద్వారా పలువురికి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ జయప్రకాష్, హెల్త్ అసిస్టెంట్ సుంకర నగేష్‌బాబు, స్వామి, ఎంఎల్‌హెచ్‌పీ పావని, ఏఎన్ఎం సహిదా బేగం, ఆశావర్కర్లు మాధవి, మరియ, సుకన్య పాల్గొన్నారు.

గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు



గర్భిణులకు భోజనాలు అందజేస్తున్న డాక్టర్ వనజాకుమారి

గోకవరం: స్థానిక ప్రభుత్వాస్పత్రిలో మంగళవారం జరిగిన ప్రధానమంత్రి మాతృ వందన యోజన (పీఎంఎంవీవై) కార్యక్రమంలో 150 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆస్పత్రి సూపరింటిండెంట్ డాక్టర్ వనజాకుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో సుమారు 77 మందికి స్కానింగ్, రక్త పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. పరీక్షలకు వచ్చిన గర్భిణులకు సనాతన ధర్మ ప్రబోధన సమితి ప్రధాన కార్యదర్శి అక్షింతల రాజా, రాణి దంపతులు భోజనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు కర్రి సూరారెడ్డి, తోలేటి రాంప్రసాద్, సమితి సభ్యులు కొరిపల్లి అప్పలస్వామి, పిల్లంగోరు పాపారావు, సీహెచ్ఓ మేరీకృప, ఎంపీహెచ్ఈఓ వైఎస్ రాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఈబీసీ నేస్తంపై అవగాహన

బిక్కవోలు: ఊలపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద ఈబీసీ నేస్తంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోతుల ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఈ పథకం ద్వారా అగ్రకులాల్లో 45 ఏళ్లు నిండిన పేద మహిళలకు రూ.15 వేలు స్వయం ఉపాధికి అందించడం జరుగుతుందన్నారు. కె.రామకృష్ణ, వైఎస్సార్ సీపీ నాయకురాలు పెంకే మంగాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

14 నుంచి ప్రచార భేరి

ప్రకాశం నగర్: బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో కేంద్ర కమిటీల పిలుపు మేరకు ఏప్రిల్ 14 నుంచి 30 వరకు ప్రచార భేరి నిర్వహిస్తున్నట్లు సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు వి.ఉమామహేశ్వర రావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం స్థానిక శ్యామల సెంటర్లో ప్రచార భేరి పోస్టర్‌ను ఆవిష్కరించారు.

జగనన్నే మా భవిష్యత్తు.. ఓ మహాయజ్ఞం



పెదపూడిలో పథకాల బ్రోచర్ అందజేస్తున్న ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణరెడ్డి, ఎంపీ చంద్రబోస్ తదితరులు

- ఎంపీ సుభాష్ చంద్రబోస్, ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణరెడ్డి
- పెదపూడిలో పూలే, అంబేడ్కర్ విగ్రహాల ఆవిష్కరణ

పెదపూడి: జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ఓ మహాయజ్ఞంలా సాగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు. మంగళవారం పెదపూడి కావమ్మ చెరువు బీసీ కాలనీలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఎంపీ, ఎమ్మెల్యేలకు స్థానిక ఎంపీటీసీ సభ్యుడు, మండల పరిషత్ విప్ సమ్మంగి దుర్గాప్రసాద్, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే, ఎంపీలు ఏ ఇంటికి వెళ్లినా ప్రజల నుంచి ప్రభుత్వ పనితీరుపై హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. మళ్లీ జగనన్నే సీఎం కావాలని ప్రజలు ఆకాంక్షించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. అలాగే అక్క చెల్లెమ్మలు, అన్నదమ్ములు తమ ఇంటి గోడలు, తలుపులు, మొబైల్ ఫోన్‌కు వైఎస్ జగన్ ఫోటోతో కూడిన స్టిక్కర్‌లను ఉత్సాహంగా అతికించుకున్నారు.

• జ్యోతిరావు పూలే, అంబేడ్కర్ ఆశయాలను సీఎం జగన్ ముందుకు తీసుకెళ్తున్నారని ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి, రాజ్యసభ సభ్యుడు సుభాష్ చంద్రబోస్ అన్నారు. పెదపూడి మండల పరిషత్ కార్యాలయంలో పూలే జయంతిని పురస్కరించుకుని జ్యోతిరావు పూలే, అంబేడ్కర్ విగ్రహాలను వారు ఆవిష్కరించారు. ఎంపీపీ కేతా తులసి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనకు, మహిళోద్ధరణకు కృషి చేసిన సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని అన్నారు. అనపర్తిలో నాలుగు షాపింగ్ కాంప్లెక్స్‌లు ఇటీవల నిర్మాణం చేపట్టామని, వాటికి జ్యోతిరావు పూలే, అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్, డాక్టర్ వైఎస్సార్ పేర్లు పెట్టామని, ఇది ఆనందించాల్సిన విషయమని తెలిపారు. చంద్రబోస్ మాట్లాడుతూ పూలే, అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా బీసీ, ఎస్సీల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. జెడ్పీటీసీ సభ్యులు పేపకాయల వెంకటలక్ష్మి, అనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీలు కరెడ్ల వెంకన్నబాబు, ద్వారంపూడి పద్మ, సొసైటీ చైర్మన్ మార్ని కామరాజు చౌదరి, పార్టీ బీసీ, ఎస్సీ సెల్ మండల కన్వీనర్లు పప్పు సింహాచలం, మోర్త శ్రీను, నాయకులు గుత్తుల వెంకటరమణ, కోసూరి వాసు, కేతా శ్రీను పాల్గొన్నారు.

మధురపూడి: మండలంలోని కోటి, బూరుగుపూడి, కోరుకొండ, నర్సాపురం గ్రామాల్లో మంగళవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం జరిగింది. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు ఆయా గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అభివృద్ధిని, సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ జగన్ పాలనపై హర్షం వ్యక్తం చేశారు. కోటి సర్పంచ్ దుర్గారావు, ఎంపీటీసీ సభ్యుడు గట్టి ప్రసాద్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'జగనన్నే మా భవిష్యత్తు'

రంగంపేట: మండలంలోని పలు గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం మంగళవారం ఉత్సాహంగా సాగింది. కోటపాడులో మండల పరిషత్ విప్ సుంకర అప్పారావు, సర్పంచ్ గవరసాని లక్ష్మీదుర్గ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. సచివాలయ కన్వీనర్ సుంకర తల్లెమ్మ, గృహ సారథులు సోమిశెట్టి వీరబాబు, గుగ్గిల వెంకటేశ్వర్లు, శిరిగిన వెంకటేష్, గంధం వీరబాబు, ఉలవకాయల నాగేంద్రబాబు పాల్గొన్నారు.

బలభద్రపురంలో...

బిక్కవోలు: జగనన్నే మన భవిష్యత్తు అని సర్పంచి బుంగా రామారావు అన్నారు. బలభద్రపురం గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు– మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ప్రభుత్వ పనితీరుపై వివరాలు నమోదు చేసుకున్నారు. అనంతరం గృహాలకు యజమానుల అనుమతితో స్టిక్కర్లు అంటించారు.



పెదపూడిలో జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ తదితరులు



కోటి గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహిస్తున్న నాయకులు

బైక్ చోరీపై కేసు

బిక్కవోలు: చోరీపై ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పి.బుజ్జిబాబు తెలిపారు. పిఠాపురం మండలం అగ్రహారం గ్రామానికి చెందిన అల్లం వాసు 5న బిక్కవోలులో బంధువుల ఇంటికి వచ్చారు. ఇంట్లోకి వెళ్లి తిరిగి వచ్చేసరికి బైక్ కనిపించకపోవడంతో ఫిర్యాదు చేశారన్నారు.

అభివృద్ధి పథంలో కొత్త తుంగపాడు



గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

- నాలుగేళ్లలో రూ.3.74 కోట్లతో అభివృద్ధి పనులు
- గడపగడపకూ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజా

రాజానగరం: మండలంలోని కొత్త తుంగపాడులో రూ.3.74 కోట్లతో గడచిన నాలుగేళ్లలో అభివృద్ధి పనులు చేపట్టామని స్థానిక ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా అన్నారు. ఆ గ్రామంలో మంగళవారం నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. ఇంటింటికీ వెళ్లి ప్రజల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు ఏ మేరకు ప్రయోజనం చేకూరిందో కరపత్రాల ద్వారా వివరించారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఈ గ్రామంలో కేవలం రూ.22.67 లక్షలతోనే అభివృద్ధి పనులు జరిగాయన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలను అందిస్తోందన్నారు. ప్రతి ఏటా ఈ గ్రామంలో 1301 మందికి రూ.7,66,87,060 వరకు ఆర్థిక ప్రయోజనం లభిస్తోందన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా రూ.48 లక్షలు వెచ్చించి, ఇంటింటికీ తాగునీటిని అందించేలా ఓహెచ్ఆర్ నిర్మిస్తున్నామన్నారు. నాడు – నేడు పథకం ద్వారా రూ.17 లక్షలతో పాఠశాలలను అభివృద్ధి చేశామన్నారు. రజకుల కోసం రూ.12 లక్షలతో కమ్యూనిటీ హాలు నిర్మిస్తున్నామన్నారు. 14వ ఆర్థిక సంఘం నిధులతో రోడ్లు, డ్రైన్లు ఏర్పాటు చేశామని, అర్హులైన వారందరికీ నివాస స్థలాలు అందించే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కాగా.. కొబ్బరి చెట్టు పైనుండి పడిపోవడంతో వెన్నెముక దెబ్బతిని కదలలేని స్థితిలో ఉన్న గొల్లపల్లి వెంకన్నను పరామర్శించి, సామాజిక పింఛను అందించేలా చర్యలు తీసుకున్నారు. సీనియర్ నాయకుడు ఉద్దండి వీర్రాజు ఇంటికి వెళ్లి ఆరోగ్యపరిస్థితిని తెలుసుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు వాసంశెట్టి పెదవెంకన్న, సర్పంచ్ కోలపాటి వెంకన్న, ఎంపీటీసీ సభ్యుడు లక్ష్మీపతి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దూలం పెద్ద, మాజీ కన్వీనర్ మందారపు వీర్రాజు, కోకన్వీనర్ గండి నానిబాబు, కైదాసి వీర్రాజు, మద్దిలి ఏసు, ఎడ్ల నాగేశ్వరరావు, బత్తుల చిన్నారావు, బైరిశెట్టి రాధాకృష్ణ పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి

గోకవరం: గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరుకొండ సీఐ ఉమా మహేశ్వరావు విజ్ఞప్తి చేశారు. గోకవరం పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఎస్సై శివ నాగబాబు ఆధ్వర్యంలో వివిధ పార్టీలు, సంఘాల నాయకులు గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఐ మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా సహకరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షుడు దాసరి తమ్మన్నదొర, నాయకులు సుంకర వీరబాబు, వరసాల ప్రసాద్, పాలూరి బోసుబాబు, కులపర్తి బుజ్జి, గునిపె భరత్, ఈది ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

సేవా పురస్కారాలకు వలంటీర్ల ఎంపిక

రంగంపేట: ప్రజలకు విశేష సేవలు అందించిన వలంటీర్లకు ప్రభుత్వం ఏటా పురస్కారాలను అందిస్తుంది. చంద్రేడు గ్రామ సచివాలయానికి చెందిన ముగ్గురు వలంటీర్లు పురస్కారాలకు ఎంపికైనట్టు సర్పంచ్ జాస్తి వెంకట పద్మావతి తెలిపారు. వేపాటి రామలక్ష్మి, బిర్రే వెంకటలక్ష్మి సేవా వజ్ర, విప్పర్ల శ్రీలక్ష్మి సేవా రత్న పురస్కారానికి ఎంపికయ్యారని అన్నారు. వీరు సీఎం జగన్ చేతుల మీదుగా పురస్కారాలు అందుకుంటారని తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయకులు జాస్తి సత్తిబాబు, కంటిపూడి జిమ్మీ, దేవళ్ల వెంకట్రావు పాల్గొన్నారు.

మహిళల విద్యాభివృద్ధికి ఫూలే కృషి



కొత్తతుంగపాడులో పూలే జయంతి వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

- ఎమ్మెల్యే జక్కంపూడి రాజా
- జ్యోతిరావు చిత్రపటానికి పుష్పాంజలి

రాజానగరం: బడుగుల అభ్యున్నతికి, మహిళల విద్యాభివృద్ధికి మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన కృషి అనిర్వచనీయమని స్థానిక ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా అన్నారు. మండలంలోని కొత్తతుంగపాడులో మంగళవారం పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పూలే బాటలోనే సీఎం జగన్ పయనిస్తూ రాష్ట్రంలో బీసీలు, మహిళల సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని మంగళవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ పూలమాల వేసి, నివాళులర్పించారు.

సీతానగరంలో..

సీతానగరం: కులరహిత సమాజ స్థాపనే పూలేకి నిజమైన నివాళి అర్పించడమని సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర దాసరి బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి డాక్టర్‌బాబు అన్నారు. సీతానగరం మదర్‌థెరిస్సా సెంటర్ వద్ద పూలే జయంతి నిర్వహించారు. ఉప సర్పంచ్ ద్వారంపూడి రామకృష్ణ, కోలా శ్రీను, చిరికి వెంకట రమణ, కోండ్రపు శ్రీను, పడాల అబ్బాస్ పాల్గొన్నారు. సీతానగరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కె.రమేష్, ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, పార్టీ మండల కన్వీనర్ ఘంటా శ్రీనివాస్, కో కన్వీనర్ కరుటూరి శ్రీహరిబాబు, పార్టీ నాయకులు చల్లమళ్ల సుజీరాజు, అంబటి రాజు, జూనియర్ అసిస్టెంట్ భరణి కుమార్, సిబ్బంది తదితరులు పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. సీతానగరంలోని సీపీఐ ఎంఎల్ కార్యాలయంలో రాష్ట్ర కమిటీ నాయకుడు పలివెల వీరబాబు ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు జరిపారు.

కోరుకొండ మండలంలో..

మధురపూడి: కోరుకొండ సచివాలయంలో పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. సెక్రటరీ రమేష్‌బాబు పాల్గొన్నారు. బూరుగుపూడి, నర్సాపురం సచివాలయాల్లో వేడుకలు జరిగాయి. కోరుకొండ ఉప సర్పంచ్ నేతుల చిన్ని, మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు కడియాల పాపారావు, వైఎస్సార్ సీపీ నాయకులు తాడి హరిశ్చంద్రప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ గొల్లపల్లి ప్రవీణ్, పీఏసీఎస్ చైర్‌పర్సన్ బుడ్డిగ సత్తిబాబు, పార్టీ నాయకులు బొరుసు బద్రి, పసుపులేటి బుల్లియ్యనాయుడు, బొండాడ చందు, వాకా నరసింహరావు పాల్గొన్నారు.



రంగంపేటలో జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న రెడ్డి రాజు, భాస్కర గణేష్‌బాబు




బిక్కవోలులో పూలే విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న జెడ్పీటీసీ పద్మావతి, ఏఎంసీ చైర్మన్ సుబ్బారెడ్డి

ఆదర్శప్రాయుడు జ్యోతిరావు పూలే

బిక్కవోలు: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ఆదర్శనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని జెడ్పీటీసీ సభ్యురాలు రొంగల పద్మావతి అన్నారు. మంగళవారం బిక్కవోలు వంతెన వద్ద పూలే విగ్రహానికి ఆమె పూలమాలలు వేశారు. ఏఎంసీ చైర్మన్ జంగా వీరవెంకట సుబ్బారెడ్డి, సర్పంచ్ బుంగా రామారావు, వైస్ ఎంపీపీ బుద్దాల కన్నారావు, పార్టీ మండల కన్వీనర్ పోతుల ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే స్థానిక వంతెన వద్ద పూలే విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి పూలమాలలు వేశారు.

పూలే ఆశయ సాధనకు కృషి

రంగంపేట: మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు కృషి చేద్దామని రాష్ట్ర గౌడ, శెట్టిబలిజ, ఈడిగ, శ్రీశైన, యాత సంక్షేమ సంఘం అధ్యక్షుడు రెడ్డి రాజు అన్నారు. స్థానిక మంచినీటి చెరువు వద్ద నియోజకవర్గ బీసీ నాయకుడు రేలంగి నాగేశ్వర రావు ఏర్పాటు చేసిన పూలే విగ్రహాన్ని బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు మాకిరెడ్డి భాస్కర గణేష్‌బాబుతో కలసి ఆవిష్కరించారు. అనంతరం బీసీ నాయకుడు మేడిశెట్టి రవిశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభలో రెడ్డి రాజు మాట్లాడారు. బానిసత్వానికి వ్యతిరేకంగా పోరాటమే ప్రథమ కర్తవ్యంగా భావించి ప్రజలను చైతన్య పరిచిన మహోన్నతుడు పూలే అని అన్నారు. అనంతరం విగ్రహ దాత రేలంగి నాగేశ్వరరావును సత్కరించారు. బీసీ నాయకులు కడలి వెంకటేశ్వరరావు, అవుపాటి ఉమాశంకర్, సూరంపూడి శ్రీహరి, గెద్దాడ హరిబాబు, కేతా సత్తిబాబు పాల్గొన్నారు.



సీతానగరంలో పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న డాక్టర్ బాబు

చలివేంద్రాలు.. దాతల సేవలు

మధురపూడి: ఎండలు మండిపోతున్నాయి. మధ్యాహ్నం సమయంలో ఇంటి నుంచి బయటకు రాలేని పరిస్థితి. అయితే వివిధ పనులపై బయట తిరిగే ప్రజలు ఎండవేడిమికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి వారికి దాతలు ఏర్పాటు చేస్తున్న చలివేంద్రాలు ఎంతో ఉపశమనం కలిగిస్తున్నాయి. సాధారణంగా ముఖ్యకూడళ్లలో తాటాకు పందిరి వేసి, కుండల్లో నీరు పెట్టి ఉంచుతారు. కొన్నిచోట్ల నీటితో పాటు మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. అయితే కొందరు దాతలు మినరల్ వాటర్ క్యాన్లను ఏర్పాటు చేసి ప్రజలు దాహార్తిని తీర్చుతున్నారు. కోరుకొండ మెయిన్‌రోడ్డులోని బాలాజీ మెడికల్ జనరల్ స్టోర్స్ అధినేత టైప్ మాస్టర్ స్వామి ఇలాగే కూలింగ్ క్యాన్లతో నీరు అందిస్తున్నారు.



కోరుకొండ మెయిన్‌రోడ్డులో ఏర్పాటు చేసిన తాగునీరు